# అనుబంధం 1

# మార్పు యొక్క దైవికమైన చర్య

"ప్రతిదీ కడకు కృపపై ఆధారపడియుంటుంది. ఆయన కృప రక్షణకును, నిలబెట్టే శక్తికిని, రక్షణయొక్క ఉద్దేశాన్ని కలిగించడానికిని మూలమైయుంటుంది."

ఒక పాపి క్రైస్తవుడుగా మార్పు నొందగోరినప్పుడు దేవుడు వానికేమి చేస్తాడు? పాపిని రక్షణలోనికి తెచ్చుటలో ఏ దైవికమైన చర్య ఆయన తీసికొంటాడు? క్రీస్తు శరీరము, లేక సంఘములోనికి ప్రవేశించినప్పుడు దేవుడు మనకు ఏమి చేస్తాడో మనం గ్రహించు కోగలిగినట్లయితే, "క్రీస్తులోనికి మార్పుపొందడం" అని మనం పిలిచే ఈ "ప్రత్యేకమైన ఆరంభం" పట్ల మన మెప్పు కొలత లేకుండ పెదుగుతూ ఉంటుంది.

ఒకడు క్రైస్తవుడయ్యేటప్పుడు దేవుడు తీసికొనే చర్యలయొక్క జాబితాను జాగ్రత్తగా పఠించు. చర్యయొక్క ప్రతి నామకరణం క్రింద దేవుడు ఈ చర్య తీసికొంటున్నాడనడానికి లేఖనాల్లో కనీసం ఒక వచనమైనా నీవు కనుగొంటావు. కొన్ని సందర్భాల్లోనైతే, అనేక లేఖన భాగాలు చూపింపబడవచ్చు, అయితే ఆ చర్య జరుగుతుందని రుజువు చేయడానికి ఒక వచనం చాలును. ఈ జాబితా ప్రకారం, నలువది రెండు వేరైన లేక సంబంధించిన చర్యలు ఒక క్రైస్తవుడైనప్పుడు, దేవునిచే తీసికొనబడుచున్నాయి. వాస్తవంగా, ఈ నామకరణాలు ఒకదానిమీద ఒకటి పడతాయి, ఒకే విషయాన్ని మరో విధంగా చెప్పినట్టుంటుంది. ఈ సందర్భంలో, చర్యలకు మధ్య స్పష్టమైన గీతలు గీయబడలేదు. మనలను దేవుడు తన కుటుంబం, సంఘంలోనికి తెచ్చునప్పుడు, ఆయన చర్యలను వివరించే లేఖన భాగాలను మన కండ్లముందుంచడమే ఈ జాబితా యొక్క ఉద్దేశం. ఒక్క చూపుతో ఈ చర్యలయొక్క అవకాశాన్ని మనం చూస్తాం.

(1) **క్రీస్తు మనకు రక్షకుడుగా ప్రసాదింపబడ్డారు.**

తీతు 3:5, 6, 7

"... తన కనికరము చొప్పుననే పునర్జన్మ సంబంధమైన స్నానము ద్వారాను, పరిశుద్ధాత్మ మనకు నూతన స్వభావము కలుగజేయుట ద్వారాను మనలను

రక్షించెను. మనమాయన కృపవలన నీతిమంతులమని తీర్చబడి, ... ఆ పరిశుద్ధాత్మను మన రక్షకుడైన యేసుక్రీస్తు ద్వారా ఆయన మనమీద సమృద్ధిగా కుమ్మరించెను."

(2) **మనము ఒక్క శరీరములోనికి తేబడ్డాం.**

1 కొరింథీ. 12:13

"ఏలాగనగా, యూదులమైనను, గ్రీసుదేశస్థులమైనను, దాసులమైనను, స్వతంత్రులమైనను, మనమందరము ఒక్క శరీరములోనికి ఒక్క **ఆత్మ**యందే బాప్తిస్మము పొందితిమి. మనమందరము ఒక్క ఆత్మను పానముచేసిన వారమైతిమి."

(3) **మనము క్రీస్తును ధరించుకొన్నాం.**

గలతీ. 3:27

"క్రీస్తులోనికి బాప్తిస్మముపొందిన మీరందరు క్రీస్తును ధరించుకొని యున్నారు."

(4) **క్రీస్తు మరణముయొక్క ఉపకారాలను మనం పొందాం.**

రోమా 6:3

"క్రీస్తు యేసులోనికి బాప్తిస్మము పొందిన మనమందరము ఆయన మరణములోనికి బాప్తిస్మము పొందితిమని మీరెరుగరా?"

(5) **మనము దేవుని మూలముగా పుట్టిన వారమయ్యాం.**

1 యోహాను 5:1

"యేసే క్రీస్తయి యున్నాడని నమ్ము ప్రతివాడును దేవుని మూలముగా పుట్టి యున్నాడు; పుట్టించినవానిని ప్రేమించు ప్రతివాడును ఆయన మూలముగా పుట్టిన వానిని ప్రేమించును."

(6) **మనము క్రీస్తు రక్తంలో కడుగబడ్డాం.**

ప్రకటన 1:5, 6

"మనలను ప్రేమించుచు తన రక్తమువలన మన పాపములనుండి మనలను విడిపించినవానికి మహిమయు ప్రభావమును యుగయుగములు కలుగును గాక, ఆమెన్."

(7) **మనం రక్షింపబడ్డాం.**

మార్కు 16:16

"నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును; నమ్మని వానికి శిక్ష విధింపబడును."

(8) **పాపములు క్షమింపబడిన వారమయ్యాం.**
కొలస్సీ. 1:13, 14
"ఆయన మనలను అంధకారసంబంధమైన అధికారములోనుండి విడుదల చేసి, తాను ప్రేమించిన తన కుమారుని యొక్క రాజ్యనివాసులనుగా చేసెను. ఆ కుమారునియందు మనకు విమోచనము, అనగా పాపక్షమాపణ కలుగుచున్నది."

(9) **దేవుని యెదుట మనము నీతిమంతులముగా తీర్చబడ్డాం.**
రోమా 3:23, 24
"ఏ భేధమును లేదు; అందరును పాపముచేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు. కాబట్టి నమ్మువారు ఆయన కృపచేతనే, క్రీస్తుయేసునందలి విమోచనము ద్వారా ఉచితముగా నీతిమంతులని తీర్చబడుచున్నారు."

(10) **మనము విమోచింపబడ్డాం.**
ఎఫెసీ. 1:7
"దేవుని కృపామహదైశ్వర్యమునుబట్టి, ఆ ప్రియునియందు ఆయన రక్తమువలన మనకు విమోచనము, అనగా మన అపరాధములకు క్షమాపణ మనకు కలిగి యున్నది."

(11) **పాప బానిసత్వంనుండి మనము విడిపించబడ్డాం.**
రోమా 6:17, 18
"మీరు పాపమునకు దాసులై యుంటిరిగాని యే ఉపదేశక్రమమునకు మీరు అప్పగింపబడితిరో, దానికి హృదయపూర్వకముగా లోబడినవారై, పాపమునుండి విమోచింపబడి నీతికి దాసులైతిరి; ఇందుకు దేవునికి స్తోత్రము."

(12) **మనము పరిశుద్ధపరచబడ్డాం.**
1 కొరింథీ. 6:11
"మీలో కొందరు అట్టివారై యుంటిరి గాని, ప్రభువైన యేసు క్రీస్తు నామమునను మన దేవుని ఆత్మయందును మీరు కడుగబడి, పరిశుద్ధ పరచబడినవారై నీతిమంతులుగా తీర్చబడితిరి."

(13) **దేవుని పిల్లలంగా మనము స్వీకరింపబడ్డాం.**
ఎఫెసీ. 1:5
“యేసు క్రీస్తు ద్వారా తనకు కుమారులనుగా స్వీకరించుటకై, మనలను ముందుగా తన కోసము నిర్ణయించుకొని.”

(14) **ఆత్మసంబంధంగా మనం జీవింపజేయబడ్డాం.**
ఎఫెసీ. 2:5
“మనము మన అపరాధములచేత చచ్చినవారమై యుండినప్పుడు సయితము మన యెడల చూపిన తన మహాప్రేమచేత మనలను క్రీస్తుతోకూడా బ్రతికించెను.”

(15) **మనము క్రీస్తునందుంచబడ్డాం.**
ఎఫెసీ. 2:7
“క్రీస్తుయేసునందు మనలను ఆయనతో కూడా లేపి, పరలోకమందు ఆయనతోకూడా కూర్చుండబెట్టెను.”

(16) **మనము దేవుని కృపను పొందినవారం.**
ఎఫెసీ. 2:8, 9
“మీరు విశ్వాసముద్వారా కృపచేతనే రక్షింపబడియున్నారు; ఇది మీ వలన కలిగినది కాదు, దేవుని వరమే. అది క్రియలవలన కలిగినదికాదు గనుక ఎవడును అతిశయపడ వీలులేదు.”

(17) **మనము దేవునితో సమాధానపరచబడ్డాం.**
కొలస్సీ. 1:19, 20
“ఆయనయందు సర్వసంపూర్ణత నివసింపవలెననియు, ఆయన సిలువరక్తముచేత సంధిచేసి, ఆయనద్వారా సమస్తమును, అవి భూలోకమందున్నవైనను పరలోకమందున్నవైనను, వాటినన్నిటిని ఆయన ద్వారా సమధానపరచుకొనవలెననియు తండ్రి అభీష్టమాయెను.”

(18) **మనము క్రీస్తునందు ఏకముగా చేయబడ్డాం.**
ఎఫెసీ. 2:14–16
“ఆయన మన సమాధానమైయుండి మీకును మాకును ఉండిన ద్వేషమును, అనగా విధిరూపకమైన ఆజ్ఞలుగల ధర్మశాస్త్రమును, తన శరీరమందు కొట్టివేయుటచేత మధ్యగోడను పడగొట్టి, మన ఉభయులను ఏకముచేసెను, ... తన సిలువవలన ఆ ద్వేషమును సంహరించి, దాని ద్వారా వీరిద్దరిని ఏకశరీరముగా చేసి, ...”

(19) **మనము నూతన సృష్టిగా చేయబడ్డాం.**

2 కొరింథీ. 5:17

“కాగా ఎవడైనను క్రీస్తునందున్నయెడల వాడు నూతన సృష్టి; పాతవి గతించెను, ఇదిగో క్రొత్తవాయెను.”

(20) **మనము దేవుని వారసులముగా చేయబడ్డాం.**

రోమా 8:17

“మనము పిల్లలమైతే వారసులము, అనగా దేవుని వారసులము; క్రీస్తుతో కూడా మహిమపొందుటకు ఆయనతో శ్రమపడినయెడల, క్రీస్తుతోడి వారసులము.”

(21) **మనం దేవత్వంచే నివసింపబడతాం.**

**ఆత్మచే వసింపబడతాం.**

గలతీ. 4:6

“మరియు మీరు కుమారులైయున్నందున – నాయనా తండ్రీ, అని మొర్రపెట్టు తన కుమారుని ఆత్మను దేవుడు మన హృదయములోనికి పంపెను.”

**దేవునిచే వసింపబడతాం.**

1 యోహాను 4:15

“యేసు దేవుని కుమారుడని యెవడు ఒప్పుకొనునో, వానిలో దేవుడు నిలిచియున్నాడు, వాడు దేవునియందున్నాడు.”

**క్రీస్తుచే వసింపబడతాం.**

యోహాను 14:23

“యేసు – ఒకడు నన్ను ప్రేమించినయెడల వాడు నా మాట గైకొనును, అప్పుడు నా తండ్రి వానిని ప్రేమించును, మేము వానియొద్దకువచ్చి వానియొద్ద నివాసము చేతుము.”

(22) **ఆత్మసంబంధమైన ఆశీర్వాదాలన్నిటిని పొందే మార్గముంది.**

ఎఫెసీ. 1:3

“మన ప్రభువైన యేసుక్రీస్తుయొక్క తండ్రియగు దేవుడు స్తుతింపబడును గాక. ఆయన క్రీస్తునందు పరలోకవిషయములలో ఆత్మసంబంధమైన ప్రతి ఆశీర్వాదమును మనకనుగ్రహించెను.”

(23) **మనము దేవుని రాజ్య పౌరులముగా చేయబడ్డాం.**
యోహాను 3:3
"అందుకు యేసు అతనితో – ఒకడు క్రొత్తగా జన్మించితేనే కాని అతడు దేవుని రాజ్యమును చూడలేడని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాననెను."

(24) **శిక్షా విధినుండి మనం తప్పింపబడ్డాం.**
రోమా 8:1
"కాబట్టి యిప్పుడు క్రీస్తుయేసునందున్న వారికి ఏ శిక్షావిధియు లేదు."

(25) **దేవుడు, క్రీస్తు పరిశుద్ధాత్మలతో మనకు సహవాసమయ్యింది.**
1 యోహాను 1:3
"మాతో కూడా మీకును సహవాసము కలుగునట్లు మేము చూచినదానిని వినినదానిని మీకును తెలియజేయుచున్నాము. మన సహవాసమైతే తండ్రితో కూడను ఆయన కుమారుడైన యేసు క్రీస్తుతో కూడను ఉన్నది."

(26) **ఎడతెగని శుద్ధీకరణలో మనం ప్రవేశించాం.**
1 యోహాను 1:17
"అయితే ఆయన వెలుగులోనున్న ప్రకారము మనమును వెలుగులో నడిచినయెడల, మనము అన్యోన్యసహవాసము గలవారమైయుందుము; అప్పుడు ఆయన కుమారుడైన యేసు రక్తము ప్రతి పాపమునుండి మనలను పవిత్రులనుగా చేయును."

(27) **దేవ స్వభావములో పాలుగలవారమగునట్టు చేయబడ్డాం.**
2 పేతురు 1:4
"... ఆయన మనకు అమూల్యములును అత్యధికములునైన వాగ్దానములను అనుగ్రహించియున్నాడు. దురాశను అనుసరించుటవలన లోకమందున్న భ్రష్టత్వమును ఈ వాగ్దానముల మూలముగా మీరు తప్పించుకొని, దేవ స్వభావమునందు పాలివారమగునట్లు వాటిని అనుగ్రహించెను."

(28) **సజీవమైన నిరీక్షణ మనకు అనుగ్రహింపబడింది.**
1 పేతురు 1:3
"మన ప్రభువగు యేసుక్రీస్తు తండ్రియైన దేవుడు స్తుతింపబడును గాక. మృతులలో నుండి యేసుక్రీస్తు తిరిగి లేచుటవలన జీవముతో కూడిన నిరీక్షణ మనకు కలుగునట్లు, ... ఆయన తన విశేష కనికరముచొప్పున మనలను మరల జన్మింపజేసెను."

(29) **మనము దేవుని కాపుదల క్రిందికి తేబడ్డాం.**

1 పేతురు 1:3-5

"మన ప్రభువగు యేసుక్రీస్తు తండ్రియైన దేవుడు స్తుతింపబడునుగాక. మృతులలో నుండి యేసుక్రీస్తు తిరిగి లేచుటవలన జీవముతో కూడిన నిరీక్షణ మనకు కలుగునట్లు, అనగా అక్షయమైనదియు, నిర్మలమైనదియు, వాడబారనిదియునైన స్వాస్థ్యము మనకు కలుగునట్లు, ఆయన తన విశేష కనికరముచొప్పున మనలను మరల జన్మింపజేసెను. కడవరి కాలమందు బయలుపరచబడుటకు సిద్ధముగా నున్న రక్షణ మీకు కలుగునట్లు, విశ్వాసముద్వారా దేవుని శక్తిచేత కాపాడబడు మీ కొరకు, ఆ స్వాస్థ్యము పరలోకమందు భద్రపరచబడియున్నది."

(30) **దేవునితో చట్టబద్ధమైన సమాధానం యివ్వబడ్డాం.**

రోమా 5:1

"కాబట్టి విశ్వాసమూలమున మనము నీతిమంతులముగా తీర్చబడి, మన ప్రభువైన యేసుక్రీస్తుద్వారా దేవునితో సమధానము కలిగియుందము."

(31) **దేవునితో మనకు అనుదిన సమాధాన మివ్వబడింది.**

ఫిలిప్పీ. 4:7

"అప్పుడు సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానము యేసుక్రీస్తువలన మీ హృదయములకును మీ తలంపులకును కావలి యుండును."

(32) **క్రీస్తు మనకు ఉత్తరవాదిగా యివ్వబడ్డాడు.**

1 యోహాను 2:1

"నా చిన్నపిల్లలారా, మీరు పాపము చేయకుండుటకై యీ సంగతులను మీకు వ్రాయుచున్నాను. ఎవడైనను పాపము చేసినయెడల నీతిమంతుడైన యేసుక్రీస్తు అను ఉత్తరవాది తండ్రియొద్ద మనకున్నాడు."

(33) **మనకు నిత్యజీవమియ్యబడింది.**

1 యోహాను 5:12

"దేవుని కుమారుని అంగీకరించువాడు జీవముగలవాడు; దేవుని కుమారుని అంగీకరింపనివాడు జీవములేనివాడే."

(34) **పరలోక సంబంధమైన వరమునకు రుచి చూపబడింది.**

హెబ్రీ. 6:4-6

"ఒకసారి వెలిగింపబడి, పరలోక సంబంధమైన వరమును రుచిచూచి,

పరిశుద్ధాత్మలో పాలివారై దేవుని దివ్య వాక్యమును రాబోవు యుగ సంబంధమైన శక్తుల ప్రభావమును (అనుభవించిన) రుచి చూచిన తరువాత ...”

(35) **మన పేర్లు పరలోకమందు వ్రాయబడ్డాయి.**
లూకా 10:20
“అయినను దయ్యములు మీకు లోబడుచున్నవని సంతోషింపక మీ పేరులు పరలోకమందు వ్రాయబడియున్నవని సంతోషించుడని వారితో చెప్పెను.”

(36) **మనం దేవుడు ఏర్పరచుకున్న వారమౌతాం.**
ఎఫెస్సీ. 1:4
“మనము తన యెదుట పరిశుద్ధులమును నిర్దోషులమునై యుండవలెనని జగత్తు పునాది వేయబడకమునుపే, ప్రేమచేత ఆయన క్రీస్తులో మనలను ఏర్పరచుకొనెను.”

(37) **మన హృదయాలు విశ్వాసంవలన పవిత్రపరచబడ్డాయి.**
అపొ. 15:9
“వారి హృదయములను విశ్వాసమువలన పవిత్రపరచి మనకును వారికిని ఏ భేదమైనను కనుపరచలేదు.”

(38) **నిర్జీవక్రియలనుండి మన మనస్సాక్షి శుద్ధీకరించబడింది.**
హెబ్రీ. 10:22
“మనస్సాక్షికి కల్మషము తోచకుండునట్లు ప్రోక్షింపబడిన హృదయములు గలవారమును, నిర్మలమైన ఉదకముతో స్నానముచేసిన శరీరములు గలవారమునై యుండి విశ్వాస విషయములలో సంపూర్ణ నిశ్చయత కలిగి, యథార్థమైన హృదయముతో మనము దేవుని సన్నిధానమునకు చేరుదము.”

(39) **దేవునికిని క్రీస్తుకును సమీపస్థులంగా చేయబడ్డాం.**
ఎఫెసీ. 2:13
“అయినను మునుపు దూరస్థులైన మీరు ఇప్పుడు క్రీస్తుయేసునందు క్రీస్తు రక్తమువలన సమీపస్థులై యున్నారు.”

(40) **ప్రాచీన పాపపు పురుషునినుండి మనం సున్నతి చేయబడ్డాం.**
కొలస్సీ. 2:11, 12
“మీరును, క్రీస్తు సున్నతియందు, శరీరేచ్ఛలతో కూడిన స్వభావమును విసర్జించి ఆయనయందు చేతులతో చేయబడని సున్నతి పొందితిరి. మీరు

బాప్తిస్మమందు ఆయనతో కూడ పాతిపెట్టబడినవారై ఆయనను మృతులలోనుండి లేపిన దేవుని ప్రభావమందు విశ్వసించుటద్వారా ఆయనతో కూడా లేచితిరి."

(41) **వాగ్దానం చేయబడిన ఆత్మచేత మనం ముద్రింపబడ్డాం.**

ఎఫెసీ. 1:13

"మీరును సత్యవాక్యమును, అనగా మీ రక్షణ సువార్తను విని, క్రీస్తునందు విశ్వాసముంచి, వాగ్దానము చేయబడిన ఆత్మచేత ముద్రింపబడితిరి."

(42) **క్రీస్తు మనకు బయలుపరచబడ్డారు.**

యోహాను 14:21

"నా ఆజ్ఞలను అంగీకరించి వాటిని గైకొనువాడే నన్ను ప్రేమించువాడు; నన్ను ప్రేమించువాడు నా తండ్రివలన ప్రేమింపబడును; నేనును వానిని ప్రేమించి, వానికి నన్ను కనబరచుకొందునని చెప్పెను."